# బడి పిల్లలకు ఇమ్యునైజేషన్ సమాచారం

పీల్ పబ్లిక్ హెల్త్ --- చట్టప్రకారం ---- తప్పనిసరిగా బడి వయస్సులో ఉన్న మీ బిడ్డ విద్యా సంవత్సరాలు మొత్తం ఒక ఇమ్యునైజేషన్ రికార్డును నిర్వహించాలి మరియు దానిని మెరుగుపరుస్తూ ఉండాలి.

### మీ బిడ్డను బడిలో చేరుస్తున్నప్పుడు

- బడి నమోదు పత్రానికి మీ బిడ్డ ఇమ్యునైజేషన్ రికార్డు కాపీని జతచేయండి. బడి ఆ రికార్డుని పీల్ పబ్లిక్ హెల్త్‌కి పంపుతుంది.
- మీ బిడ్డకు పుట్టినప్పటినుండి అందిన **అన్ని** ఇమ్యునైజేషన్ మోతాదులు ఈ కాపీలో ఉన్నాయో లేవో పరిశీలించండి.
- మీ బిడ్డకు ఇమ్యునైజేషన్ చెయ్యకపోయినా లేదా మీ బిడ్డకు ఇమ్యునైజేషన్ అయ్యిందని మీరు నిరూపించలేకున్నా మీ కుటుంబ వైద్యుడిని కలవండి లేదా పీల్ పబ్లిక్ హెల్త్‌కి కాల్ చెయ్యండి.

### సమయానికి ఇమ్యునైజ్ చెయ్యండి

- నాలుగు నుండి ఆరు సంవత్సరాల మధ్యలో మీ బిడ్డకు డిఫ్తీరియా, పెర్టసిస్, టెటనస్ మరియు పోలియోకి బూస్టర్ డోస్ అవసరం.
- పధ్నాలుగు నుండి పదహారు సంవత్సరాల మధ్యలో మీ బిడ్డకు డిఫ్తీరియా, పెర్టసిస్ మరియు టెటనస్‌కి బూస్టర్ డోస్ అవసరం.
- ఇమ్యునైజేషన్ పనిచెయ్యడానికి తప్పనిసరిగా సరైన సమయాలలో ఇవ్వాలి. ఉదాహరణకి, ఎమ్ఎమ్ఆర్ (మీజెల్స్, మమ్స్ మరియు రుబెల్లా) మొదటి డోస్ బిడ్డ మొదటి పుట్టినరోజు **తర్వాత** మరియు రెండవ డోస్ మొదటి డోస్‌కి కనీసం 28 రోజుల తర్వాత తప్పనిసరిగా ఇవ్వాలి.

- బడికి రావడానికిగాను బడి పిల్లల ఇమ్యునైజేషన్ రికార్డులు తాజాగా ఉండేలా పీల్ పబ్లిక్ హెల్త్ నిరంతరం విద్యార్థుల ఇమ్యునైజేషన్ రికార్డులను సమీక్షిస్తుంది.
- ఇమ్యునైజేషన్ రికార్డులు తాజాగా లేని (మరియు సరైన మినహాయింపు లేని) విద్యార్థులను బడికి ఆమోదించకపోవచ్చు.
- అంటారియో లేదా కెనడాకి బయట ఇమ్యునైజేషన్ అయిన పిల్లలకు అంటారియో ప్రొవిన్షియల్ ఇమ్యునైజేషన్ చట్టం ప్రకారం అదనపు ఇమ్యునైజేషన్ అవసరపడవచ్చు.
- అంటారియోలో బడికి హాజరు కావడానికి అవసరమైన ఇమ్యునైజేషన్ మీ కుటుంబ వైద్యుడి ద్వారా **ఉచితం**.
- వేరొక దేశంనుండి ఒక పిల్లవాడి ఇమ్యునైజేషన్ రికార్డును పీల్ పబ్లిక్ హెల్త్ **ఉచితంగా** తర్జుమా చేస్తుంది.
- అంటారియో హెల్త్ కార్డ్ లేదు కాని బడికి హాజరు కావడానికి ఇమ్యునైజేషన్ రికార్డ్ అవసరమైన ఒక స్కూల్ వయసు పిల్లవాడు మూడు పీల్ పబ్లిక్ హెల్త్ స్థలాలలో **ఉచితంగా** ఇమ్యునైజేషన్ పొందవచ్చు.
- హెపటైటిస్ బి మరియు మెనింజోకోక్కల్ సి (గ్రేడ్ 7లో ఉన్న విద్యార్థులకు) మరియు హ్యూమన్ పాపిలోమా వైరస్ (గ్రేడ్ 8లో ఉన్న విద్యార్థులకు) కోసం పీల్ పబ్లిక్ హెల్త్‌కి బడిలోనే ఇమ్యునైజేషన్ క్లినిక్స్ ఉన్నాయి.

1. ఇమ్యూనైజేషన్ ఆఫ్ స్కూల్ ప్యూపిల్స్ ఏక్ట్, సెప్టెంబర్ 1990. క్వీన్స్ ప్రింటర్ ఫర్ ఒర్టారియో.
2. కెనేడియన్ ఇమ్యూనైజేషన్ గైడ్. 7వ ముద్రణ, 2006. పబ్లిష్డ్ బై ది పబ్లిక్ హెల్త్ ఏజన్సీ ఆఫ్ కెనడా. :93/95& 196/200.

**మీ బిడ్డ ఇమ్యునైజేషన్ రికార్డును తాజాగా ఉంచండి**

- మీ వైద్యుడుగాని లేదా మీ బిడ్డయొక్క బడిగాని మీ బిడ్డ ఇమ్యునైజేషన్ సమాచారాన్ని పీల్ పబ్లిక్ హెల్త్‌కి నివేదించరు.

- ఒక సారి మీ బిడ్డ బడిలో నమోదు అయితే, మీ బిడ్డకు వ్యాక్సిన్ ఇచ్చిన ప్రతిసారి **పీల్ పబ్లిక్ హెల్త్‌లో ఉన్న మీ బిడ్డ ఇమ్యునైజేషన్ రికార్డును మీరు తప్పనిసరిగా మెరుగు పరచాలి.**

- పీల్ పబ్లిక్ హెల్త్ కోసం 905-799-7700పై **కాల్** చెయ్యండి; కేలెడాన్ రెసిడెంట్స్ 905-584-2216 టోల్-ఫ్రీ నంబరుకు కాల్ చెయ్యవచ్చు. **తర్జుమా సేవలు అందుబాటులో ఉన్నాయి.**

- మీ బిడ్డ ఇమ్యునైజేషన్ రికార్డును ఆన్‌లైన్‌లో నివేదించడానికి **WWW.IMMUNIZEPEEL.CA**ని సందర్శించండి.

- **రికార్డు కాపీని మెయిల్ లేదా హ్యాండ్-డెలివరీ చెయ్యండి:**
  7120 Hurontario Street, P.O. Box 630
  Mississauga, ON L5M 2C5
  (రికార్డు అసలు కాపీని పంపవద్దు)

Region of Peel
*Working for you*
Public Health